క్లుప్తంగా

ఇసుక ర్యాంపు పరిశీలన



నడిపూడి ఇసుక ర్యాంపును పరిశీలిస్తున్న కలెక్టరు ప్రశాంతి

పెనుగొండ: సిద్ధాంతం, నడిపూడిల్లో ఇసుక ర్యాంపులను జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి శనివారం పరిశీలించారు. ర్యాంపులపై పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. బాటలు, పంట పొలాల వివరాలను రెవెన్యూ అధికారుల నుంచి తీసుకున్నారు. ఆమె వెంట జేసీ ఎస్.రామ సుందర రెడ్డి, సబ్‌కలెక్టర్ ఎంఎ అంబరీష్ ఉన్నారు.

కళాపరిషత్ పోటీలకు ఏడు నాటికల ఎంపిక

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు మెయిన్‌రోడ్డు అద్దేపల్లి గంగరాజు సత్రం ఆవరణలో మార్చి 3, 4,5వ తేదీల్లో నిర్వహించే పాలకొల్లు కళా పరిషత్ నాటక పోటీలకు 7 నాటికలు ఎంపిక చేసినట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు మానాపురం సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 3న చైతన్య కళా భారతి, కరీంనగర్‌వారి స్వప్నం రాల్చిన అమృతం, వీటీపీఎస్ కల్చరల్ అసోసియేషన్, ఇబ్రహీంపట్నం, 'ఎనిమి' నాటిక, మార్చి 4న వెలగలేరు థియేటర్ ఆర్ట్స్, వెలగలేరు, రాత నాటిక, అరవింద ఆర్ట్స్, తాడేపల్లి, మనస్విని నాటిక, ఉషోదయ కళానికేతన్, కట్రపాడు విముక్తి నాటిక, మార్చి 5న అభినయ ఆర్ట్స్, గుంటూరు వారి ఇంద్రప్రస్థం నాటిక, గోవాడ క్రియేషన్స్, హైదరాబాద్ వారి మూల్యం నాటికలను ఎంపిక చేసినట్లు తెలిపారు.

సర్విశెట్టికి ఘన నివాళి

నరసాపురం: హిందూ స్త్రీల పునర్వివాహాల కోసం, మహిళల చదువుల కోసం తన జీవితాంతం సేవలు చేసిన పద్మశ్రీ అద్దేపల్లి సర్విశెట్టి ఆదర్శనీయుడని బీజీబీఎస్ మహిళా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్ అన్నారు. సర్విశెట్టి 34వ వర్ధంతిని శనివారం కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించారు. రాయిపేటలోని సర్విశెట్టి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాలలో కొత్తగా నిర్మించిన బ్లాక్‌ను సర్విశెట్టి మనుమడు మధు కుమార్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సీ.నీరజ, కళాశాల అధ్యక్షుడు నూలి వెంకటరమణమూర్తి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ కె.రజనీకుమారి తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు పెంచాలి

పెనుగొండ: పెరుగుతున్న జనాభాకు ఆధారంగా రిజర్వేషన్లు పెంచాలని మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు సరేళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం నడిపూడిలో నిర్వహించిన మాలమహానాడు సమావేశంలో పాల్గొని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. రాజ్యాంగం ద్వారా లభించిన హక్కుల సాధనకు దళితులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో పులిదిండి వెంకటేశ్వర్లు, చికిలే కృష్ణబాబు, రొక్కాల విజయగాంధీ, పినిపే జ్యోతిబాబు పాల్గొన్నారు.

జగన్ కోసం జనం సిద్ధం

చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం/నరసాపురం రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడవడానికి, ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం దెందులూరులో నిర్వహించిన సిద్ధం సభకు నరసాపురం నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద బస్సులను ముదునూరి ప్రారంభించారు. నియోజకవర్గం నుంచి 60 బస్సులు, 100 కార్లలో సుమారు 5 వేల మంది సీఎం సభకు వెళ్లారు. కార్యకర్తలతో పాటు బస్సులో ముదునూరి ప్రయాణించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తున్నారని చెప్పారు. కరోనా కష్టకాలంలో కూడా రాష్ట్రంలో ఎక్కడా సంక్షేమ పథకాలు ఆగకుండా, పేదలకు ఇబ్బంది లేకుండా చూశారన్నారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు పెద్దపీట వేస్తూ పాలన సాగిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, పార్టీ కేంద్రపాలకమండలి సభ్యుడు పీడీ రాజు తదితరులు పాల్గొన్నారు.

మొగల్తూరులో...

మొగల్తూరు: దెందులూరులో నిర్వహించిన సిద్ధం బహిరంగ సభకు మొగల్తూరు మండలం నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. శనివారం ఉదయం మండలంలోని 17గ్రామాల నుండి 30 బస్సులతో పాటు 20 కార్లల్లో వైఎస్సార్ సీపీ శ్రేణులు తరలివెళ్లాయి.

పెనుగొండలో..

పెనుగొండ: ఆచంట నియోజక వర్గంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తల్లో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు వైఎస్సార్ ఆసరా సంబరాల్లోకి తూర్పుపాలెం తరలివెళ్లడం.. కార్యకర్తలు, నాయకులు సిద్ధం సభకు భారీగా తరలివెళ్లడం ఒకే రోజు జరగడంతో పండుగ వాతావరణం నెలకొంది. తూర్పుపాలెం ఆసరా మనసారా సుమారు 10 వేల మంది, అటు సిద్ధం సభకు 5 వేల మంది తరలివెళ్లారు. మాజీ మంత్రి, ఆచంట శాసన సభ్యుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అత్యంత ప్రతిష్టాత్మకంగా సంబరాలు నిర్వహిస్తున్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: ఎన్నికల సమర శంఖాన్ని పూరించేందుకు శనివారం దెందులూరు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సంఘీభావంగా మండలంలోని 32 గ్రామాల నుంచి భారీ సంఖ్యలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఏలూరు వెళ్తున్న బస్సులకు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు పార్టీ జెండా ఊపి ప్రయాణం ప్రారంభించారు. 32 బస్సులు, వందలాది కార్లలో కార్యకర్తలు సభకు వెళ్లారు. వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఆధ్వర్యంలో జేసీఎస్ కన్వీనర్ ఓదూరి భాస్కరరావులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల శంఖారావంలో భాగంగా దెందులూరులో శనివారం నిర్వహించిన సిద్ధం సభకు పాలకొల్లు నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఆధ్వర్యంలో 90 బస్సులు, 20 కార్లలో కార్యకర్తలు తరలివెళ్లారు. యలమంచిలి మండలం నుంచి బస్సులు పాలకొల్లు వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద నుంచి బయలుదేరారు. మండలాల కన్వీనర్లు విప్పర్తి ప్రభాకరరావు, పొత్తూరి బుచ్చిరాజు, పితాని చిన్న, చందక సత్తిబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు తరలివెళ్లాయి. పాలకొల్లు నియోజకవర్గం నుంచి సుమారు 6 వేల మంది పాలకొల్లు నుంచి తరలివెళ్లినట్లు ఇన్‌చార్జ్ గుడాల గోపి తెలిపారు.

పోడూరులో...

పోడూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దెందులూరు శనివారం నిర్వహించిన సిద్ధం సభకు పోడూరు మండలంలోని అన్ని గ్రామాల నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఆచంట నియోజకవర్గం పరిధిలోని 8 గ్రామాల నుంచి పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని 8 గ్రామాల నుంచి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు బస్సుల్లోనూ, కార్లల్లో దెందులూరు సభకు తరలివెళ్లారు.



నరసాపురం: బస్సులో కార్యకర్తలతో కలిసి దెందులూరు వెళ్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



మొగల్తూరు: దెందులూరు సిద్ధం సభకు తరలివెళ్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



పెనుగొండ: ఆచంట వేమవరం నుంచి దెందులూరు సిద్ధం సభకు తరలి వెళుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు



యలమంచిలి: కలగంపూడి వద్ద జెండా ఊపుతున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు



పాలకొల్లు అర్బన్: వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద నుంచి దెందులూరు సభకు తరలివెళ్తుతున్న నాయకులు, కార్యకర్తలు

చికిత్స పొందుతూ ఎంపీపీ భర్త మృతి



విద్యాసాగర్ మృతదేహం

పోడూరు: పోడూరు ఎంపీపీ సబ్బితి సుమంగళి భర్త విద్యాసాగర్ (51) గత నెల 19న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. విజయవాడలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తుండగా గన్నవరం సమీపంలో ఆయన్ను ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఆయన తలకు బలమైన గాయం కావడంతో విజయవాడలో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆస్పత్రికి వెళ్లి ఆయన్ను పరామర్శించి నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. విషయాన్ని సీఎం జగన్ దృష్టికి కూడా తీసుకువెళ్లారు. ఇదిలా ఉండగా పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ విద్యాసాగర్ కన్నుమూసినట్టు కుటుంబసభ్యులు చెప్పారు. శనివారం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి ఆయన స్వగ్రామం కవిటం శివారు నల్ల వెంకయ్య చెరువు గ్రామానికి తీసుకువచ్చారు.

పార్టీ శ్రేణుల్లో విషాదఛాయలు

విద్యాసాగర్ మృతితో కవిటంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. ఆయన మృతదేహాన్ని చూసి భార్య, కుమార్తెలు గుండెలవిసేలా రోదించారు. పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఆయన భౌతికకాయం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరు పెద్దిరాజు, పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, కవిటం సర్పంచ్ చుట్టుగుళ్ల పూర్ణిమ, ఎంపీటీసీ కుక్కల సూర్యనారాయణ నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

విద్యార్థులను ఆకట్టుకున్న మెగా సైన్స్ ఫెయిర్



మెగా సైన్స్ ఫెయిర్‌ను తిలకిస్తున్న విద్యార్థులు

పాలకొల్లు అర్బన్: ఉల్లంపర్రు మాంటిస్సోరీ స్కూల్ ఆధ్వర్యంలో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ కోసం నిర్వహిస్తున్న మెగా సైన్స్ ఫెయిర్‌ను శనివారం సుమారు 4500 మంది విద్యార్థులు సందర్శించారు. సైన్స్ ఫెయిర్‌లో 558 ప్రదర్శనలను 650 మంది విద్యార్థులు తయారు చేసి సుమారు కిలో మీటరు దూరంలో వీటిని ప్రదర్శించారు. ఉప విద్యాశాఖాధికారి శ్రీరామ్ మెగా సైన్స్‌ఫెయిర్‌ను సందర్శించి మాట్లాడుతూ ఇలాంటి సైన్స్ ఫెయిర్‌లను నిర్వహించడం వల్ల విద్యార్థుల్లోని ప్రతిభా పాటవాలు వెలుగులోకి వస్తాయన్నారు. ప్రిన్సిపాల్ ఎస్.వసంతలక్ష్మి, స్కూల్ అడ్మినిస్ట్రేటర్ ఎంఎస్ వాసు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎం.రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

యలమంచిలి: యలమంచిలి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పి శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఎంపీడీఓగా పనిచేస్తూ ఎన్నికల బదిలీల్లో భాగంగా యలమంచిలికి వచ్చారు. ఇంతవరకు ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన చివటం త్రిశూలపాణి తూర్పు గోదావరి జిల్లా మామిడికుదురు మండలానికి బదిలీపై వెళ్లారు.

కొట్లు అద్దె లైసెన్సు హక్కు టెండర్ - కమ్ - బహిరంగ వేలం ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, నరసాపురం మండలం, నరసాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ ... స్వామి వారి ఆలయం తాలూకు 11 షాపులను ది.01-03-2024 నుండి 28-02-2027 వరకు 3 సం.ల అద్దె కొరకు ది.14-02-2024 ... బుధవారం ఉదయం 10.00 గం. లకు ... వేలం నిర్వహించబడును.

క.నెం	షాపు నెం.	షాపు కొలతలు	ఆర్నెస్ట్ డిపాజిట్ రూ.
1	షాపు నెం.1	10.4 X 11	10,000/
2	షాపు నెం.2	9.8 X 7.5	10,000/-
3	షాపు నెం.3	9.8 X 7.10	10,000/
4	షాపు నెం.4	8.11 X 18.7	10,000/
5	షాపు నెం.5	8.11 X 8.4	10,000/-
6	షాపు నెం.6	9.2 X 9.9	10,000/-
7	షాపు నెం.7	7.10 X 9.2	10,000/-
8	షాపు నెం.8	6.4 X 5.11	10,000/-
9	షాపు నెం.9	8.3 X 6	10,000/-
10	షాపు నెం.10	5.10 X 8.8	10,000/-
11	షాపు నెం.11	22 X 15.3	10,000/-

ముఖ్యమైన పాట షరతులు: 1. ... 2. ...

కార్యనిర్వహణాధికారి

నరసాపురం
తేది.10-02-2024

ఉత్సాహంగా ఆసరా..మనసారా



తూర్పుపాలెంలో డ్వాక్రా మహిళలను సత్కరిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



ఆత్మీయ విందులో మహిళలకు వడ్డిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



తూర్పుపాలెంలో వైఎస్సార్ ఆసరా.. మనసారా కార్యక్రమానికి హాజరైన మహిళలు

పెనుగొండ: జన్మభూమి కమిటీలకు దోచిపెట్టడానికే వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు సేవ చేస్తున్న వలంటీర్లపై చంద్రబాబు, మాజీ మంత్రి పితాని విమర్శలు చేస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. తూర్పుపాలెంలో ఐదో రోజు శనివారం వైఎస్సార్ ఆసరా-మనసారా సమావేశంలో భాగంగా నిర్వహించిన సభలో డ్వాక్రా మహిళలను ఘనంగా సత్కరించి, ఆత్మీయ విందు ఇచ్చారు. డ్వాక్రా మహిళల వెంట వచ్చే చిన్నారులకు ఇబ్బందులు లేకుండా పాలు సైతం ఏర్పాటు చేసి పంపిణీ చేశారు. సుమారు 10 వేలకు పైగా ఆత్మీయ విందును స్వీకరించారు. చంద్రబాబు పాలనలో ఫించన్ల కోసం, ప్రభుత్వ పథకాల కోసం పడిగాపులు పడాల్సి వచ్చేదన్నారు. సీఎం జగన్ పాలనలో తెలవారకముందే లబ్ధిదారుల చెంతకు వలంటీర్లు ఫించన్ అందిస్తున్నారన్నారు. అలాగే గ్రామాల్లో చేసిన అభివృద్ధి పచ్చ నేతలకు కనిపించడం లేదని మండిపడ్డారు. వైఎస్సార్ సీపీ పాలనలో చేసిన అభివృద్ధిని నేనే చేసానంటూ మాజీ మంత్రి పితాని చెప్పుకుంటూ అబాసు పాలవుతున్నారని ఎద్దేవా చేశారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి మాట్లాడుతూ తోబుట్టువులకు ఇస్తున్న ఆత్మీయ విందుపైనా విమర్శలు చేయడం ఆక్షేపణీయమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు కర్రి గౌరి సుభాషిణి, పోడూరి గోవర్ధన, ఆచంట ఏఎంసీ చైర్‌పర్సన్ చిల్లే లావణ్య, పెనుగొండ మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టరు మామిడిశెట్టి కృష్ణవేణి, ఏపీ ఉమెన్ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టరు బొక్కా అరుణ, సర్పంచ్‌లు కోట సరోజనీ, దిరిశాల విజయలక్ష్మీ, మట్టా కుమారి, చుట్టుగుళ్ల పూర్ణిమ, గణేషుల శేషవేణి గొట్టుముక్కల సోనియా రాణి, గుబ్బల ఉషారాణి, గుడాల శిరీష, ఇళ్ల చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

నేరుగా ఖాతాల్లోకే సంక్షేమం



ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సంక్షేమ లబ్ధి నేరుగా ఖాతాల్లోకే జమ చేస్తున్నారు. నాకు వైఎస్సార్ ఆసరా ద్వారా రూ. 40 వేలు రుణమాఫీ అయ్యింది. వైఎస్సార్ చేయూత ద్వారా ప్రతీ ఏటా రూ.18500, వైఎస్సార్ చేదోడు ద్వారా ప్రతి ఏటా రూ.10 వేలు అందించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా కుటుంబ అవసరాలు తీరాయి.

– చిరుకూరి మావుళ్లమ్మ, బ్రాహ్మణ చెరువు

రుణమాఫీ, కాపు నేస్తం అందించారు



పార్టీలకు, వర్గాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక చేస్తూ సీఎం జగన్ ఏర్పాటు చేసిన వలంటీర్లు సేవలందిస్తున్నారు. కరోనా కష్టకాలంలో వలంటీర్లు అందించిన సేవలను మర్చిపోలేము. ఇంటి వద్దకు వచ్చి వివరాలను తీసుకుని పథకాలను వర్తింపజేస్తున్నారు. ప్రతి ఏటా వైఎస్సార్ ఆసరా డ్వాక్రా రుణమాఫీ రూ.18,300, కాపు నేస్తంతో ప్రతీ ఏటా రూ.15 వేలు లబ్ధి చేకూర్చారు.

– తోరం లక్ష్మి నరసమ్మ, పెనుమంట్ర

సంక్షేమంతో కుటుంబానికి అండగా..



సంక్షేమ పథకాలతో కుటుంబ అవసరాలకు అండగా నిలుస్తున్నారు. ఐదేళ్లల్లో అందించిన సంక్షేమ లబ్ధి గతంలో ఎన్నడూ అందుకోలేదు. సచివాలయాల ఏర్పాటుతో ఎక్కడకి వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఇంటి చెంతనే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి. రుణమాఫీ కుటుంబ అవసరాలకు ఉపయోగ పడింది. మళ్లీ జగనే సీఎం అవ్వాలి.

– చిటికెన తులసీ, వల్లూరు, కాసానివారిపాలెం

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు :: పాలకొల్లు

E.A.No.153/2022 In EP No.23/2018
In O.S.No.176/2015

[illegible]

ది.14.02.2024 న ... [illegible]

కోర్టు వారి ఆజ్ఞానుసారం

పాలకొల్లు
ది.04.02.2024 ... 9492484285

అధికారులకు ఆత్మీయ సత్కారం



పాలకొల్లు అర్బన్: ఎంపీడీఓ సంగాని వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఇటీవల బదిలీ చేసిన మండల స్థాయి అధికారులను ఆయా కార్యాలయాల వద్ద శనివారం సిబ్బంది ఆత్మీయంగా సత్కరించారు. నరసాపురం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ మహ్మద్ సయ్యద్ ఫాజిల్‌ను కార్యాలయ సిబ్బందితో పాటు మండలస్థాయి నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు బ్రహ్మజీ, బెజవాడ సీతామహాలక్ష్మి, నాగదేవి, జ్యోతి, ఆర్ఐ యశోద తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు ఎంపీడీవోగా పనిచేసి కోనసీమ జిల్లా ఆత్రేయపురం బదిలీ అయిన సంగాని వెంకటేశ్వరరావును శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా సత్కరించారు. వైఎస్సార్ సీపీ మండల గౌరవాధ్యక్షుడు ఎం మైఖేల్‌రాజు, మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు గుమ్మాపు పెద్దిరాజు, వైస్ ఎంపీపీ యన్నాబత్తుల నాగేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు తండా ఇస్సాక్‌రాజు తదితరులు శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శనివారం విశిష్ట సేవలు అందించి కోనసీమకు బదిలీపై వెళుతున్న తహసీల్దార్ డీవీఎస్ వర్మను రెవెన్యూ, పంచాయతీ రాజ్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. డిప్యూటీ తహసీల్దార్ ఎలియమ్మ, అధ్యక్షతన నిర్వహించిన సత్కార కార్యక్రమంలో ఎంపీడీఓ పి.పద్మజ, రీసర్వే డీటీ ఎన్.నరసింహమూర్తి, మండల వీఆర్ఓల అసోసియేషన్ అధ్యక్షులు మురళి, మండల సర్వేయర్ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం



భోజనాన్ని పరిశీలిస్తున్న జడ్జి రత్నప్రసాద్

నరసాపురం: ఆర్థికస్థోమత లేని ముద్దాయిలు ఉచిత న్యాయసహాయం పొందవచ్చని జిల్లా న్యాయసేవాధికారసంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి కె.రత్నప్రసాద్ సూచించారు. శనివారం నరసాపురం సబ్ జైలును ఆయన తనిఖీ చేశారు. రిమాండ్‌లో ఉన్న ఖైదీల వివరాలు, వారిపై ఉన్న ఆరోపణల గురించి ఆరాతీశారు. జైలులో ఖైదీలకు అందుతున్న సదుపాయాలను పరిశీలించారు. ఖైదీలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైదీలకు అందుతున్న వసతుల విషయంలో నిబంధనలు పాటించాలని జైలు అధికారులను ఆదేశించారు. మైనర్ ముద్దాలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జూనియర్ సవిల్‌జడ్జి కె.శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది పోలిశెట్టి సూరిబాబు, ఉచిత న్యాయవాదులు కె.శిరీష, బి.శ్రీహరి, జైలు సూపరింటెండెంట్ టి.అప్పారావు ఉన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank

పాలకొల్లు బ్రాంచ్(49840)

హరిప్రియ మన్షన్, బ్యాంక్ స్ట్రీట్, రంగమన్నార్‌పేట, పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534260, ఫోన్: 08814-224482, Email:ubin0549843@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)రూల్ 8 (1)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్ 2002 (యాక్ట్ నెం.54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3 తో చదివే సెక్షన్ 13(12) ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పాలకొల్లు బ్రాంచ్ ... అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు తేది.03.11.2023 న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది ఋణగ్రహీత: శ్రీ తెన్నేటి శ్యామ్ బాబు, తండ్రి: ... వారికి నోటీసులో తెలియజేయబడిన రూ.9,91,375.25/- (అక్షరాలా తొమ్మిది లక్షల తొంభై ఒక్క వేల మూడు వందల డెబ్బై ఐదు రూపాయలు ఇరవై ఐదు పైసలు మాత్రమే) ... 60 రోజులలోగా ...

ఋణగ్రహీత సదరు మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ... ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద సెక్షన్ 13(4) క్రింద ... తేది.31.01.2024 తేదీన స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు ... రూ.రూ.9,91,375.25/- మరియు దానిపై వడ్డీ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డ్ ఆస్తుల విమోచనం కొరకు ... సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

తనఖా ఉంచిన స్థిరాస్తి వివరములు

పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు మండలం ... [illegible]

తేది: 31.01.2024 | సం/-అధీకృత అధికారి
ప్రదేశం: పాలకొల్లు | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పాలకొల్లు బ్రాంచ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank

దగ్గులూరు బ్రాంచ్ (07691)

2-69, మెయిన్ రోడ్, దగ్గులూరు, పాలకొల్లు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534260. ఈ-మెయిల్: ubin0807699@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)రూల్ 8 (1)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్ 2002 (యాక్ట్ నెం.54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3 తో చదివే సెక్షన్ 13(12) ప్రకారం ... యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దగ్గులూరు బ్రాంచ్ ... తేది.08.09.2023 న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది ... రూ.7,64,827.66/- ...

... తేది.31.01.2024 తేదీన స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

... రూ.7,64,827.66/- ... యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దగ్గులూరు బ్రాంచ్ వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

... సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

[illegible]

తేది: 31.01.2024 | సం/-అధీకృత అధికారి
ప్రదేశం: పాలకొల్లు | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దగ్గులూరు బ్రాంచ్